భూమిపూజ చేస్తున్న మేయర్ యాదగిరి సునీల్‌రావు

ప్రజల సౌకర్యం కోసమే కమ్యూనిటీ హాల్స్

- మేయర్ యాదగిరి సునీల్‌రావు

కార్పొరేషన్, ఆగస్టు 23: నగరంలోని ప్రజల సౌకర్యం కోసమే డివిజన్‌లలో కమ్యూనిటీ హాల్స్ నిర్మాణం చేస్తున్నామని మేయర్ యాదగిరి సునీల్‌రావు పేర్కొన్నారు. శుక్రవారం నగరంలోని 14, 35వ డివిజన్లలో పర్యటించారు. సప్తగిరి కాలనీ కోదండరామాలయంలో రూ.26.50 లక్షల నిధులతో చేపట్టనున్న కమ్యూనిటీ భవనం నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం రామాలయంలో సీతారాములను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, ప్రజలు, కార్పొరేటర్ల ద్వారా వచ్చిన వినతుల మేరకు సంబంధిత డివిజన్‌లలో కమ్యూనిటీ భవనాల నిర్మాణం చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం సప్తగిరి కాలనీ ఎంతో విస్తరించిన ప్రాంతం కాబట్టి, కమ్యూనిటీ భవన నిర్మాణం చేస్తున్నామన్నారు. స్థానిక ప్రజల శుభకార్యాల నిర్వహణకు కమ్యూనిటీ హాల్స్ ఎంతో అనువుగా ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు చాడ గోండ బుచ్చిరెడ్డి, మహేశ్, వాల రమణారావు, రామాలయ కమిటీ అధ్యక్షుడు గౌతం బాబు, మాజీ కార్పొరేటర్ రమేశ్ రెడ్డి, స్థానిక ఆలయ పెద్దలు శ్రీనివాస్ రెడ్డి, ప్రశాంత్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, డివిజన్ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

అమెరికా పర్యటనకు మేయర్

కార్పొరేషన్, ఆగస్టు 23 : కరీంనగర్ నగరపాలక సంస్థ మేయర్ యాదగిరి సునీల్‌రావు కుటుంబ సమేతంగా శుక్రవారం రాత్రి అమెరికాకు బయలుదేరారు. కుటుంబ సభ్యులతో కలిసి రెండు వారాలపాటు అమెరికాలో పర్యటించనున్నట్లు తెలిపారు.

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS ATWARANGAL

A.R.B.No. 111 of 2024

M/S. SIRI CHIT FUND PRIVEAT LIMITED., Represented by its Foremen, Warangal. ...Disputant

AND

Sri. Ch. Umesh & Others ...Opponents

To,

1. Sri. Cheripelly Umesh S/o. Chinnaiah, Age: 27 Years, R/o. H.No. 6-57, Vill: Laxmipur, Mdl: Kamalapur, Sanigaram, Dist: Karimnagar.

5. Sri. Cheripelli Chinnaiah S/o. Rajaiah, Age: 62 Years, R/o. H.No. 6-57, Mdl: Kamalapur, Sanigaram, Dist: Karimnagar.

Take Notice that the above dispute is filed against you and others for recovery of money suit claim of **Rs. 5,06,477/-** (Rupees Five Lakhs Six Thousand Four Hundred and Seventy Seven Only) Several times notices were issued to you, But you failed to received the same. The above dispute is posted on **13-09-2024** for your appearance. On that day you have to appearance on that day you have to appear in person at 11.00 A.M to 3.00 PM Before The Deputy Registrar referred above other-wise the case will be decided ex-parte.

Sd/- **CHIT ARBITRATOR**
Deputy Registrar of Chits, Warangal.

నమస్తే తెలంగాణ CLASSIFIED

PLOT FOR SALE

★కరీంనగర్ హైవే ఫేస్ ఫేసింగ్‌కి DTCP, ఓపెన్ ప్లాట్స్, బెంగళూరు హైవేకి, అతి దగ్గరలో అతి తక్కువ ధరలకే ప్లాట్స్ అమ్మబడును. బ్యాంక్ లోన్ Available, ఫోన్: 8885731233, 9948033142.

NT- 326217

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం

200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి

50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

Cell: 9182 777 571

9182 777 189

మహిళలు ఆరోగ్యానికి ప్రాధాన్యమివ్వాలి

చొప్పదండి: గుమ్లాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో అన్నప్రాసనలో భాగంగా చిన్నారికి గోరుముద్దలు తినిపిస్తున్న కలెక్టర్ పమేలా సత్పతి

- శుక్రవారం సభను వినియోగించుకోవాలి
- ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలి
- కలెక్టర్ పమేలా సత్పతి

చొప్పదండి, ఆగస్టు 23 : మహిళలు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని కలెక్టర్ పమేలా సత్పతి సూచించారు. చొప్పదండి మండలం గుమ్లాపూర్‌లోని అంగన్‌వాడీ కేంద్రంలో మహిళా, శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన శుక్రవారం సభ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్రవారం అంగన్‌వాడీ కేంద్రాల్లో సమావేశం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. దీనిని మహిళలంతా వినియోగించుకోవాలని, ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. గర్భిణులు, మహిళలు ఆరోగ్య సమస్యలతో పాటు ఇతర సమస్యలపై చర్చించే అవకాశం ఉంటుందన్నారు. మహిళలు పోషకాహారం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా గర్భిణులకు కలెక్టర్ సారె అందించారు. చిన్నారులకు అన్నప్రాసనలో భాగంగా గోరు ముద్దలను తినిపించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి తిరుపతిరావు, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, మెడికల్ ప్రోగ్రాం ఆఫీసర్ సన, తహసీల్దార్ నవీన్, ఎంపీడీవో వేణుగోపాల్, సీడీపీవో కస్తూరి, ఏసీడీపీవో నర్సింగారాణి, ఎంపీవో రాజగోపాల్‌రెడ్డి, జీపీ ప్రత్యేకాధికారి ఏపీఎం నర్మద, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రమాదేవి, పంచాయతీ కార్యదర్శి, పోషణ అభియాన్ సిబ్బంది, సఖీ, చైల్డ్‌లైన్, ఐసీపీఎస్ హబ్, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ప్రతి మహిళకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరి

విద్యానగర్, ఆగస్టు 23: ఆరోగ్య మహిళ కార్యక్రమంలో భాగంగా ప్రతి మహిళకు ఆరోగ్య పరీక్షలు తప్పనిసరిగా చేయించాలని కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో శుక్రవారం సభ కార్యక్రమంపై ఐసీడీఎస్, ఆరోగ్య శాఖ అధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, జిల్లాలోని ప్రతి మహిళా సంపూర్ణ ఆరోగ్యంతో జీవించాలని, ఆ దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఐసీడీఎస్, ఆరోగ్య శాఖ సిబ్బంది పరస్పర సహకారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వారీగా గ్రామ స్థాయిలో 13 సంవత్సరాలు నిండిన ప్రతి బాలిక, మహిళల జాబితాను సిద్ధం చేయాలన్నారు. వారందరికీ ప్రతి మూడు నెలలకోసారి పూర్తి ఆరోగ్య పరీక్షలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారికి ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉంటే గుర్తించి వారికి సూచించాలన్నారు. మహిళలు తీసుకోవాల్సిన ఆహారం, పరిశుభ్రత, వ్యాయామం వంటి అంశాలపై అవగాహన కల్పించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ టీచర్లు గుర్తించిన బరువు, ఎత్తు తక్కువగా ఉన్న పిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అడిషనల్ కలెక్టర్ ప్రపుల్ దేశాయ్ , ట్రైనీ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా సంక్షేమ అధికారి ఎం.సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత పాల్గొన్నారు.

బీఎల్‌వోలకు శిక్షణ

కలెక్టరేట్, ఆగస్టు 23 : ఓటరు జాబితాల రూపకల్పనలో బీఎల్‌వోల పాత్ర అత్యంత కీలకమని ఆర్‌డీవో కె.మహేశ్వర్ పేర్కొన్నారు. ఓటరు జాబితా సవరణ-2025లో భాగంగా క్షేత్రస్థాయిలో పర్యటించే బూత్‌స్థాయి సిబ్బందికి శుక్రవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో జిల్లా ఎన్నికల అధికారులు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, నిర్దేశించిన గడువులోగా కేటాయించిన ఇండ్లలో ఓటర్ల సర్వే పూర్తి చేసి, ఉత్తమ ఓటరు జాబితా రూపకల్పనకు సహకరించాలన్నారు. ఈ సందర్భంగా బీఎల్‌వోలకు అసరమైన సామగ్రి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఏవో గడ్డం సుధాకర్, పలువురు తహసీల్దార్లు, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ బూత్‌లలో బీఎల్‌వోలుగా విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీ టీచర్లతో పాటు ఇతర శాఖల్లోని ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతులతో ఆర్డీవో సమావేశం

గంగాధర, ఆగస్టు 23 : కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా అదనపు టీఎంసీ తరలింపునకు చేపడుతున్న కాలువ నిర్మాణంలో మండలంలోని గర్శకుర్తి, ఉప్పరమల్యాల గ్రామాల్లో భూములు కోల్పోతున్న రైతులతో ఆర్డీవో మహేశ్వర్ శుక్రవారం గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు పథకంలో లింక్ ప్రాజెక్టు ఎత్తిపోతల పథకం 1986 23 సామర్థ్యం కోసం గర్శకుర్తి రెవెన్యూ గ్రామ పరిధిలో 8.13 1/4 గుంటలు, ఉప్పరమల్యాలలో 8.08 1/4 గుంటల భూమి అవసరం కాగా, గ్రామసభ నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో భూములు కోల్పోతున్న రైతులు వివరాలను వెల్లడించారు. అభ్యంతరాలు ఉంటే తెలపాలని కోరారు. తహసీల్దార్ అనుపమ, డీఈ విష్ణుప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ రజినీ శివరామకృష్ణ, ఆర్ఐ రాములు తదితరులు పాల్గొన్నారు.

ఆర్థిక అంశాలపై అవగాహన పెంచుకోవాలి

వీణవంక, ఆగస్టు 23: విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే ఆర్థిక అంశాలపై అవగాహన పెంచుకోవాలని, అవి భవిష్యత్తులో ఎంతో ఉపయోగపడుతాయని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డిప్యూటీ మేనేజర్ జగదీశ్ తెలిపారు. ఘన్ముక్ల ఆదర్శ పాఠశాలలో శుక్రవారం ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించగా, ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు ఆర్థిక అంశాలపై సమగ్రంగా అవగాహన కల్పించారు. రిజర్వ్ బ్యాంకులో ఉన్న ఉద్యోగ, ఉపాధి అవకాశాల గురించి రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ తాన్య విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఎస్బీఐ ఎఫ్‌ఎల్‌సీ ఆనంద్‌కుమార్, వీణవంక ఎస్బీఐ మేనేజర్ శ్రీనివాస్, యూబీఐ మేనేజర్ శివ, పాఠశాల ప్రిన్సిపాల్ డా.వేణుగోపాల్‌రెడ్డి, ఉపాధ్యాయులు హఫీజ్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

పీఆర్టీయూ టీఎస్ మండల కార్యవర్గం

చిగురుమామిడి, ఆగస్టు 23: పీఆర్టీయూ టీఎస్ మండల నూతన కార్యవర్గాన్ని మండల కేంద్రంలో శుక్రవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఈ లింగారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఆర్. మల్లినాథశాస్త్రి, అసోసియేటెడ్ అధ్యక్షుడిగా విక్రమ్ కుమార్, మహిళా ఉపాధ్యక్షురాలిగా సీహెచ్ పద్మ, కార్యదర్శిగా రామ్ కుమార్, మహిళా కార్యదర్శిగా జీ సునీతను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి జైపాల్ రెడ్డి, రాష్ట్ర శాఖ ఆసోసియేటెడ్ అధ్యక్షుడు దుబ్బాక బాల్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు రఘుపతి రెడ్డి, అరుణ, ప్రతాపరెడ్డి, శంకర్, అనిల్, రాజేశ్వర్‌రెడ్డి తోపాటు సీనియర్ సంఘ బాధ్యులు రమణారెడ్డి, కృష్ణారెడ్డి హాజరయ్యారు. నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులు మాట్లాడుతూ, తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్న ఉపాధ్యాయులు, సంఘ బాధ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీ
గాయపడ్డ వ్యక్తి అపస్మారక స్థితిలోకి

శంకరపట్నం, ఆగస్టు 23: వంకాయగూడెం వద్ద ప్రధాన రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని ఓ వ్యక్తి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. స్థానికుల కథనం ప్రకారం.. వంకాయగూడెం గ్రామానికి చెందిన చల్ల కనకయ్య శుక్రవారం తెల్లవారుజామున 2 గంటలకు వ్యక్తిగత పనిపై ఇంటి నుంచి వస్తూ రోడ్డు క్రాస్ చేస్తుండగా గుర్తు తెలియని వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో కనకయ్య అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. పెట్రోలింగ్ పోలీసులు గమనించి వెంటనే 108 వాహనానికి సమాచారం ఇచ్చారు. ఈఎంటీ సతీశ్‌రెడ్డి, పైలట్ గోపీకృష్ణ బాధితుడికి ప్రథమ చికిత్స అందిస్తూ కరీంనగర్ దవాఖానకు చికిత్సకు తరలించారు.

మహిళా జర్నలిస్టులపై దాడి చేసినవారిని శిక్షించాలి

సైదాపూర్, ఆగస్టు 23 : సీఎం సొంత గ్రామంలో కవరేజీకి వెళ్లిన మహిళా జర్నలిస్టులు విజయారెడ్డి, సరితపై దాడిచేసిన వారిని కఠినంగా శిక్షించాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య, ప్రధాన కార్యదర్శి చెల్మల్ల రాజేశ్వర్‌రెడ్డి ఒక ప్రకటనలో కోరారు. మీడియా ప్రతినిధులపై దాడులను వారు ఖండించారు.

అంతరిక్ష పరిశోధనలకు అధిక ప్రాధాన్యం

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 23 : కేంద్ర ప్రభుత్వం అంతరిక్ష పరిశోధనలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ప్రోత్సహిస్తున్నదని, దానిని ఇస్రో అందిపుచ్చుకొని ముందుకు వెళ్తున్నదని ప్రముఖ మోటివేషనల్ స్పీకర్, ఎస్ ఆర్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విశ్రాంత ప్రధానాచార్యుడు కెప్టెన్ డాక్టర్ బుర్ర మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల సప్తగిరి కాలనీలో నిర్వహించిన వివిధ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. అంతరిక్ష పరిశోధన రంగంలో భారతదేశం సాధించిన విజయాల గురించి విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా నిర్వహించిన డ్రాయింగ్, క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానం చేశారు. పాఠశాల హెచ్ఎ ఎం.రాజేందర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించాలి

కమాన్‌చౌరస్తా, ఆగస్టు 23: విద్యార్థుల్లో సాంకేతిక పరిజ్ఞానాన్ని పెంపొందించాలని అంతరిక్ష పరిజ్ఞాన జిజ్ఞాసకుడు పంజాల శ్రీకాంత్ గౌడ్ ఉపాధ్యాయులకు సూచించారు. జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా నగరంలోని ప్రభుత్వ పురాతన ఉన్నత పాఠశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన హాజరై మాట్లాడారు. అంతరిక్ష ప్రాముఖ్యత, శాటిలైట్ వినియోగం, సాంకేతిక పరిజ్ఞానం, అధునాతన రాకెట్ టెక్నాలజీ తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో హెచ్ఎం షేక్ చాంద్, సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, సామాన్య శాస్త్ర బోధకుడు అనసూరి నటరాజుచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'నిరాధార ఆరోపణలు మానుకోవాలి'

తిమ్మాపూర్, ఆగస్టు 23: మానకొండూర్ మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణపై చేసిన నిరాధార ఆరోపణలను వెనక్కి తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి హితవు పలికారు. ఎల్ఎండీ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గంలోని అన్ని మండలాల అధ్యక్షులు, ముఖ్య నాయకులతో కలిసి ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణకు మానకొండూరు మండలంలో ఎలాంటి రేషన్ కార్డు లేదని, ఆయనకు రుణమాఫీ కాలేదని స్పష్టం చేశారు. జిల్లా అధికార ప్రతినిధి ఎలుకపల్లి సంపత్, సొసైటీ మాజీ చైర్మన్ అల్వాల కోటి సైతం పలు విమర్శలు వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షులు రవీంద్రాచారి, బసవయ్య గౌడ్, ఉపేందర్ రెడ్డి, రాఘవరెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ మర్రి ఓదెలు, నాయకులు మామిడి అనిల్ కుమార్, మాచర్ల అంజయ్య, కొత్త తిరుపతి రెడ్డి, బండారు రమేశ్, లక్ష్మీరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ చౌర్యం కేసులో జరిమానా

ముకరంపుర, ఆగస్టు 23: విద్యుత్ చౌర్యం కేసులో నిందితుడికి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి తీర్పునిచ్చారు. విజిలెన్స్, ఏపీటీఎస్ పోలీస్ స్టేషన్ సీఐ ఎండీ షాదుల్లా బాబా తెలిపిన వివరాల ప్రకారం... హుజూరాబాద్ మండలం సిర్సపల్లికి గ్రామానికి చెందిన దొంత మైసయ్య తన ఇంటికి ఎలాంటి అనుమతి లేకుండా 2019లో విద్యుత్ వినియోగించుకోగా, విద్యుత్ అధికారుల ఫిర్యాదు మేరకు ఏపీటీఎస్, విజిలెన్స్ పోలీసులు కేసు నమోదు చేసి, నిందితుడిని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు. విచారణలో నేరం రుజువు కావడంతో జిల్లా ఒకటో అదనపు సెషన్స్ జడ్జి డీ వెంకటేశ్ శుక్రవారం నిందితుడికి రూ.2,817 జరిమానా విధించారు. జరిమానా చెల్లించని పక్షంలో ఒక నెల సాధారణ జైలు శిక్ష విధిస్తూ తీర్పునిచ్చారని సీఐ తెలిపారు. సీఐ వెంట హెడ్ కానిస్టేబుల్ పీవీ కరుణాకర్, సిబ్బంది బీ రాజయ్య, జీ అనిల్, విజిలెన్స్ సిబ్బంది ఉన్నారు.

నేడు కొత్త ఆర్వోఆర్ చట్టంపై అభిప్రాయ సేకరణ

కలెక్టరేట్, ఆగస్టు 23 : నూతన రెవెన్యూ ముసాయిదా చట్టం 2024పై శనివారం అభిప్రాయ సేకరణ చేపడుతున్నట్లు కలెక్టర్ పమేలా సత్పతి తెలిపారు. కలెక్టరేట్ ఆడిటోరియంలో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కార్యక్రమం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ పాల్గొని తగు సలహాలు ఇవ్వాలని శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

వాస్తు శాస్త్రంలో కొత్తపల్లి వాసికి డాక్టరేట్

తిమ్మాపూర్ రూరల్, ఆగస్టు 24 : కొత్తపల్లి గ్రామానికి చెందిన నోముల సుధీర్ గౌడ్ వాస్తు శాస్త్రంలో డాక్టరేట్ అందుకున్నారు. రాజస్థాన్‌లోని శ్రీ మహర్షి కళాశాలలో పీహెచ్‌డీ పూర్తి చేసి గోల్డ్ మెడల్ సాధించారు. 2021లో పొట్టి శ్రీరాములు యూనివర్సిటీలో జ్యోతిర్ వాస్తు శాస్త్రంలో పీజీ పూర్తి చేసిన సుధీర్ గౌడ్ ఐదేళ్ల సివిల్ ఇంజినీర్‌గా పని చేశారు. తల్లిదండ్రులు నోముల సుజాత, శ్రీనివాస్ గౌడ్‌తో పాటు సోదరుడు సాయి రామ్ గౌడ్ ప్రోత్సాహంతోనే డాక్టరేట్ సాధించినట్లు సుధీర్ గౌడ్ తెలిపారు.

పరిశుభ్రత పాటించాలి

హుజూరాబాద్ టౌన్, ఆగస్టు 23: పట్టణంలోని 21వ వార్డులో మున్సిపల్, ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులో ఇంటింటికీ వెళ్లి మురుగు నీటి నిల్వలు, పరిసరాల శుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిశుభ్రతను పాటించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యురాలు మంద ఉమాదేవి, డాక్టర్ జరీనా, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ కిషన్ రావు, ఆశ కార్యకర్తలు, మెప్మా ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన నియామకం

మానకొండూర్ రూరల్, ఆగస్టు 23: బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీగా వేగురుపల్లి గ్రామానికి చెందిన బండారి మల్లయ్యను నియమిస్తూ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు బైరి రవికృష్ణ గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. శుక్రవారం బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు ఎన్నం ప్రకాశ్ గౌడ్ నియామక పత్రాన్ని మల్లయ్యకు అందజేశారు. ఈ సందర్భంగా మల్లయ్య మాట్లాడుతూ, తన నియామకానికి సహకరించిన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్న రమేశ్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు నాగుల కనకయ్య గౌడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మండలస్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడల ఎంపిక పోటీలు

రామడుగు, ఆగస్టు 23 : సెప్టెంబర్ 2, 3 తేదీల్లో రామడుగు మండలస్థాయి ఎస్‌జీఎఫ్ ఎంపిక పోటీలు స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నిర్వహిస్తున్నట్లు ఎంఈవో అంబటి వేణుకుమార్ తెలిపారు. మండల విద్యావనరుల కేంద్రంలో శుక్రవారం వ్యాయామ ఉపాధ్యాయులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు ఉంటాయని, ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో చదివే విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు. మరిన్ని వివరాల కోసం ఎస్‌జీఎఫ్ కార్యదర్శి దత్తాత్రిని 9849976087 నంబర్‌లో సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌జీఎఫ్ కార్యదర్శి దత్తాత్రితో పాటు పీడీలు రమేశ్, ఇజాజ్, రూపారాణి, వీర్‌పాల్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు ప్రదీప్, ఆశాలు, దేవేంద్ర, మహేశ్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ముకరంపుర, ఆగస్టు 23: నగరంలో కొత్త లైన్ పనులు చేపడుతున్నందున శనివారం ఉదయం 10నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు భారత్ టాకీస్ ఏరియా, ఓం సాయి కన్స్ట్రక్షన్ కాంప్లెక్స్ ప్రాంతాలకు విద్యుత్ సరఫరా ఉండదని టౌన్-1 ఏడీఈ సాయినేని నరేందర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

పరిసరాల శుభ్రతతోనే ఆరోగ్యం

కలెక్టరేట్/శంకరపట్నం/కరీంనగర్ రూరల్/మానకొండూర్/ గన్నేరువరం/ ఇల్లంద కుంట, ఆగస్టు 23: నివాసిత ప్రాంతాల్లోని పరిసరాలు శుభ్రంగా ఉంటేనే ఆరోగ్యంగా జీవించవచ్చని అధికారులు తెలిపారు. సీజనల్ వ్యాధులు విజృంభిస్తున్న తరుణంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా శుక్రవారం సభలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో అధికారులు పాల్గొని పరిశుభ్రత, అంగన్‌వాడీ కేంద్రాల్లో అందిస్తున్న సేవలపై అవగాహన కల్పించారు. నగరంలోని కార్ఖానాగడ్డ 1 అంగన్‌వాడీ కేంద్రంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ కె.రాజమణి పాల్గొని మాట్లాడుతూ, నివాసిత ప్రాంతాల్లో ప్రధానంగా నిల్వ నీరు లేకుండా చూసుకోవాలని, అలాగే పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. కరీంనగర్ మండలం ఫకీర్‌పేట గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ నిర్మల చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించారు. పౌష్టికాహారం ప్రాముఖ్యతను వివరించారు. శంకరపట్నం మండలం చింతగుట్ట గ్రామంలో మండల ప్రత్యేకాధికారి నాగార్జున మాట్లాడుతూ, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. వైద్యాధికారి డాక్టర్ గొట్టె శ్రావణ్‌కుమార్ జ్వరంతో బాధపడుతున్న ఓ మహిళ రక్త నమూనా తీసుకుని ఎలీసా టెస్ట్ కోసం జిల్లా కేంద్రానికి పంపినట్లు తెలిపారు. మానకొండూర్ మండల కేంద్రంలోని మూడో అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రత్యేకాధికారి శ్రీధర్ మాట్లాడుతూ, ప్రభుత్వం అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికాహారాన్ని గర్భిణులు, బాలింతలు, చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గన్నేరువరం మండలకేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ రామానుజాచార్యులు, పోషకాహారం ప్రాముఖ్యత, కిశోర బాలికలకు రక్తహీనతపై అవగాహన కల్పించారు. ఇల్లందకుంట మండలం మల్యాల, లక్ష్మాజీపల్లి గ్రామాల్లోని అంగన్‌వాడీ కేంద్రాలను మండల ప్రత్యేకాధికారి శ్రీనివాస్‌రావు సందర్శించారు. అంగన్‌వాడీ కేంద్రాల పరిసరాలను శుభ్రంగా ఉంచుకుంటే వ్యాధులను అరికట్టవచ్చన్నారు.

వాలీబాల్ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీగా నాని

వీణవంక, ఆగస్టు 23: మండలంలోని మల్లారెడ్డిపల్లి గ్రామానికి చెందిన కరై నాని యాదవ్ సీనియర్ వాలీబాల్ అసోసియేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యాడు. అతడికి జిల్లా నాయకులు ధ్రువీకరణ పత్రం అందజేసి, శాలువాకప్పి ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పి.రామకృష్ణ, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు జూపల్లి తిరుమలరావు, కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు పడాల అజయ్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు. తన ఎన్నికకు సహకరించిన వారందరికీ ఈ సందర్భంగా కరై నాని కృతజ్ఞ